తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నారాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
17 జులై 2025
సంపుటి : 2
సంచిక : 337
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలిమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరాం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

మిగతా 2లో

న్యూఢిల్లీ(తరంగాలు)
తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం



త్వరలో స్థానిక సంస్థల
## ఎన్నికల షెడ్యూల్

- ఎంపిటిసి,జడ్పీటిసీ స్థానాల ఖరారు
- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

మిగతా 2లో




హైదరాబాద్,జూలై16 (తరంగాలు)
: త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూ ల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానా లను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలి పింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది.

- మిగతా 2లో పేజిలో

## ఖేలో ఇండియా నిధులివ్వండి

కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి



న్యూఢిల్లీ,(తరంగాలు)
ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధ వారం కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండ వీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు.

మిగతా 2లో

## అవినీతి సొమ్ము గురించి మాట్లాడు



- కాళేశ్వరం అవినీతిపై చర్చించు
- పదేళ్ల దోపిడీపై ప్రజల్లో ప్రస్తావించు
- సిఎం రేవంత్‌పై విమర్శలు చేసే అధికారం నీకెక్కడిది
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్

వివరాలు 2లో

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి



హైదరాబాద(తరంగాలు)
ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు.

మిగతా 2లో

## పేదరికం లేని సమాజం కోసమే పి4

- జిల్లాలో 95 వేల బంగారు కుటుంబాల గుర్తింపు
- పేదలను పైకి తీసుకుని వచ్చేలా ముందుకు రావాలి
- ధనవంతులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి
- పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులతో నాదెండ్ల సమీక్ష



2లో

## జమ్మూ కశ్మీరు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా



2లో

ప్రధాని మోడీకి కాంగ్రెస్ నేతల లేఖ

# ఖేలో ఇండియా నిధులివ్వండి



(మొదటి పేజి (తరువాయి)

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా

న్యూఢిల్లీ,జూలై16 జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. . గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాంవ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు

## అవినీతి సొమ్ము గురించి మాట్లాడు

న్యూఢిల్లీ,జూలై16 విమర్శలు చేసే ముందు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, కాళేశ్వరం దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని కెటిఆర్‌కు కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి సవాల్ చేశారు. పదేళ్లపాటు అడ్డంగా రాష్ట్రాన్ని దోచుకుని, వాటిని కప్పిపుచ్చుకునేందుకు సిఎం రేవంత్‌పై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అసలు పదేళ్లు అధికారంలో ఉండి, కృష్ణా, గోదావరి నదులపై ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తెచ్చుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కేటీఆర్, ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత గురించి నోరు విప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ పాలనలో కట్టినా, అది కూలిపోయింది. ఈ ప్రాజెక్టు పేరిట హరిరామ్, నూనె శ్రీధర్, మురళీధరరావు వంటి ఇంజనీర్లు వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఏసీబీ లెక్కలు తేల్చే పనిలో ఉంటే, కేటీఆర్‌కు సమాధానం చెప్పే దమ్ము లేదు. తన రక్తాన్ని రంగరించి కాళేశ్వరం కట్టానని చెప్పే కేసీఆర్ ఫ్యామిలీ దోపిడీ ఎంతో తెలంగాణ ప్రజల ఊహకే వదిలేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# న్యాయ సేవలపై ప్రజలను అవగాహన

- ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి
- అవగాహనా ర్యాలీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఏలూరు,జూలై16 న్యాయ సేవలపై ప్రజలను అవగాహన కల్పించడంలో ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి అన్నారు జిల్లా కోర్టు ప్రాంగణము నుండి బుధవారం బైక్ ర్యాలీని శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మధ్యవర్తిత్వము ద్వారా కేసుల పరిష్కారంపై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలను అవగాహన కలిగిస్తున్నామని,అందులో భాగంగా బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణము నుండి బైక్ ర్యాలీని నిర్వహించా మని తెలిపారు. మధ్యవర్తిత్వం-దేశం కోసం త్వరితగతిన కేసులు పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దామన్నారు. మధ్యవర్తిత్వం, వల్ల సత్వర ప్రయోజనం సమకూరుతుందని, ఖర్చులేనిది సామరస్య పూర్వక పరిష్కారం లభిస్తుందని తెలిపారు

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు



ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని



న్యూఢిల్లీ,జూలై16(ఆర్ఎన్ఎ): రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సిఎం చంద్రబాబు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికమంత్రినిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు- వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం వెంట రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు ఎంపిలు, మంత్రులు ఉన్నారు. ఉదయం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు- చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు- వెల్లడించారు.

తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు-, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు-కు రూ.170 కోట్లు-, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు- మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు.

# దసరా నాటికి ఉప్పల్ పై ఓవర్ పూర్తి



(మొదటి పేజి (తరువాయి)

తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీ-సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు.

## పేదరికం లేని సమాజం కోసమే పి4



ఏలూరు,జూలై16 సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికంలేని సమాజాన్ని రూపొందించాలన్నదే పీ4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు అధికారులతో ఏర్పాటు-చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ఉద్దేశ్యాలను తెలియజేసి, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సమాజంలో 10 శాతంగా ఉన్న ధనవంతులు, అట్టడుగు స్థాయిలో ఉన్న 20 మంది నిరుపేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు చేయూత నివ్వడమే పీ4 లక్ష్యమన్నారు. పేదలకు సేవచేద్దామని, వారి జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు సంకల్పించి సదుద్దేశ్యంతో ఉన్న ధనవంతులకు పీ4 కార్యక్రమం ఒక మంచి వేదికన్నారు. జిల్లాలో ఇంతవరకు 95 వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించామని, వారిలో ఇంతవరకు 5181 కుటుంబాలకు మార్గదర్శకులు అండగా నిలబడ్డారన్నారు. పీ4 కార్యక్రమంపై మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి లేదని, వారికి వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మార్గదర్శకులు నిధులు ఇవ్వడమే కాక పీ4 స్ఫూర్తిని అర్థం చేసుకుని బంగారుకుటుంబాలకు వారు అందించే సాయం ఏ విధంగా ఉపయోగపడుతుంది,ఏ విధంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయనే తెలుసుకునేందుకు సమయాన్ని కూడా వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper


## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి



తలకొండపల్లి,జూలై 16, తరంగాలు ప్రతినిధి: పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మాజీ ఉపసర్పంచ్ బి.నర్సింలు అన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. వెల్జాల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మల్లె కేడీ ఈశ్వరి బాయి భర్త పేరు మల్లె కేడి పెద్ద వెంకోజి కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 45.500 రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కును కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి ,పి అశోక్ బాబు, మాజీ ఉపసర్పంచ్ లు బీ నర్సింలు, ఎం.ఏ.అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్, వి రాజు, సయ్యద్ గౌస్, తుపాకుల పవన్, ఎండి.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా సహకరిస్తాం


### పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు

### 40 మందికి పైగా నూతన విద్యార్థుల చేరికపై హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు




చెన్నారావుపేట జూలై 16 (తరంగాలు)చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారంనిర్వహించబడింది.ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయఅధ్యక్షతన 70 మందికి పైగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో పాఠశాల యొక్క నూతనఅవసరాలు, మౌలికసదుపాయాల అభివృద్ధి,విద్యార్థుల. హాజరు, పఠనాభ్యాస పురోగతి మరియు నాణ్యతపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం జయమాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం అందరూ కలసి పనిచేయాలని కోరారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం అందిస్తామని, జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా అభివృద్ధి చేయుటకు తగిన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠ్యమరియుస హపాఠ్యకార్యక్రమాలలో మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బహుమతులు పొందడాన్ని ప్రశంసించారు. 40 మందికి పైగా నూతన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో నమోదు కావడం,పదవ తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత కావడంపై హర్షం వ్యక్తం చేశారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో 70 మందికి పైగావిద్యార్థులతల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి ఎల్ మొగిలి జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న,హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్లు జాహేద్, షాదాబ్ పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి వంద బస్తాల సిమెంట్ అందజేసిన ఉప్పల వెంకటేష్.



కల్వకుర్తి. జులై 16 తరంగాలు ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గంలోని లింగసాని పల్లి గ్రామ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి సహకరించమని కోరగా తన వంతుగా 100 బస్తాల సిమెంట్ ని అందజేస్తానని తెలియజేసి, ఇచ్చిన మాట ప్రకారం ఆలయ నిర్మాణానికి సిమెంట్ బస్తాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగస్వామి పల్లి గ్రామ పెద్దలు రాములు,కిరణ్, శేఖర్ రెడ్డి పరశు రాములు,భీమయ్య,సత్యం,శ్రీను, శంకర్ ,వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరావు,రొడ్డ వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఐ.టి.హబ్ లో ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి







ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 16(తరంగాలు) ఖమ్మం:నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి.మహిళలకు సూచించారు.ఖమ్మం ఐ.టి.హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి.శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు.జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా,మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి.,ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించ నున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.సాంకేతికత విపరీతంగా పెరిగిందని,ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని,పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు.కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు.ఆధార్ కార్డ్ అప్ డేట్,బ్యాంకింగ్ సేవలు,కేంద్ర ప్రభుత్వ పథకాలు,రవాణా టికెట్ బుకింగ్,పాస్ పోర్ట్ సేవలు ,హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు.కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్,జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు.గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు.శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. సి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ...సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా,సంతృప్తికరంగా సేవలు అందిస్తామని,దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు.అనంతరం సి.ఎస్.సి.దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి,ఎస్.హెచ్.జి.మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి.ప్రాజెక్టు మేనేజర్ బి.హరికృష్ణ కుమార్,టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్,ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్,సురేష్ కుమార్,ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య,డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

### ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బుక్యా సురేష్ నాయక్



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై16(తరంగాలు) ఖమ్మం : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ రోజు పెద్ద ఎత్తున ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల మంది మేలు కోరే మంచి మనసున్న పొంగులేటి శ్రీనన్న పై జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిప డ్డారు.శ్రీనన్న అంచలంచెలుగా ఎదుగుతున్నది చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు.శ్రీనన్న చరిష్మా ఏంటో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే శ్రీనన్న పై నిందలు వేయడం హేయమైన చర్య అని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే జగీదీశ్వర్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సురేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్. రామ్మూర్తి నాయక్,కందుకూరు.వెంకట నారాయణ,అంబటి.సుబ్బారావు,తమ్మినేని.నవీన్,బి అజ్మీరా.అశోక్ నాయక్,బానోత్.కిషోర్ నాయక్, వెంపటి.రవి,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్ కుమార్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు,ఎ ఎం సి డైరెక్టర్లు,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కడియం



జఫర్గడ్, జులై 16,(తరంగాలు): మంకేంద్రంలోని తహసీల్దార్ కార్యయం ఆవరణంలో నూతన రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్బంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న పాలకులు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. జనగామ జిల్లాలో 9వేల 700కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 14వేల 780 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని, అలాగే జఫర్ గడ్ మండలంలో 648కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 859 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని తెలిపారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉచిత సన్న బియ్యం పంపిణి ఒక చరిత్ర అని కొనియాడారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వం పై విమర్శలు చెస్తున్నాయని ఆరోపించారు. చేతకాని వారు, చేయలేనివారు చాలా మాట్లాడుతారని ఏద్దేవా చేశారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. త్వరలోనే నూతన పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న వాళ్ళు ఎలా కేసుల పాలు అవుతున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావణ్య రెడ్డి, పాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య,ఆర్డివో వెంకన్న, డిఎస్ఓ, ఎంఆర్ఓ శంకరయ్య, ఎంపీడీఓ సుమన్, డీటీ అనిల్ బాబు,ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతోబిగేదె మృతి.



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జూలై. 16, (తరంగాలు)కేసముద్రం మండలం గాంధీ నగర్ గ్రామ శివారు ప్రాంతం లో బుధవారం సాయంత్రం4గంటల30నిమిషాలకులకుప్రమాదవశాత్తు తెగిపడిన ఎల్ టి విద్యుత్ లైను కు గాంధీనగర్ తండాకు చెందిన భూక్య దేవ తండ్రి,ఆలు గేదె మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చనిపోయింది.అట్టి విషయం విద్యుత్ సిబ్బందికితెలియపరచగానే విద్యుత్తు బంద్ చేయడం జరిగింది. గేదె విలువ సుమారు రూ .70 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై. 16, (తరంగాలు) బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రియతమా నాయకులు, జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిజన్మదినం సందర్భంగాకేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్,ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తాజోద్దీన్,తరాల సుధాకర్,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు రషీద్ ఖాన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,బదవత్ శంకర్,మాజీ ఉపసర్పంచ్ రఫీ, నవాజ్ అహ్మద్, రాపోలు శ్రీనివాస్,చెడుపెల్లి ఎలేందేర్,పరకాల కుమార్, బోడవిక్కి,బాధ్య,ఉప్పునూతల శ్రీను, సెవల్,మహేందర్ రెడ్డి,కొందండ పని,హరి కృష్ణ,ఎండీ సమీర్, ఎండీరఫీ,సన్నీ,దినేష్,బాల, హనుమ,పిల్లి రమేష్,మహేష్, గొట్టం రమేష్,బాల్ మోహన్, తదితరులు ఉన్నారు.

## పాలేరు వాసికి 'ఓయూ' డాక్టరేట్..

**- భూగర్భ రసాయన శాస్త్రంపై ప్రత్యేక అధ్యయనం.**

**- మహేష్ గౌడ్ కు అభినందనల వెల్లువ**



పాలేరు ఆర్సీ,16 జులై ( తరంగాలు) : . కూసుమంచి మండలం పాలేరు నివాసి అనంతుల మహేష్ గౌడ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా లభించింది. మహేష్ గౌడ్ 'బయ్యారం ప్రాంతంలోని ఇనుప ధాతువుపై భూగర్భ రసాయనశాస్త్రం లో ప్రత్యేక అధ్యయనం' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఈ అవార్డ్ లభించింది. ఈ పరిశోధన మార్గదర్శకులుగా ప్రొఫెసర్ బీ శ్రీనివాస్ సారధ్యంలో పూర్తిచేయడం జరిగిందని, ఎప్పటికప్పుడు తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు మహేష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక సామాన్య నిరుపేద కుటుంబం నుండి ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయిని చేరడం గొప్ప అనుభవం... అలాగే 'అసిస్టెంట్ ప్రొఫెసర్గా నా విద్యా ప్రయాణాన్ని కొనసాగించడం నా జీవిత లక్ష్యం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైంటిఫిక్ గైడెన్స్ ఇవ్వడమే నా ఆశయం' అని పేర్కొన్నారు. ఈ అరుదైన ఘనతతో పాలేరు గ్రామానికి పేరు తెచ్చిన అనంతుల మహేష్ గౌడ్ ని పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, విద్యావేత్తలు అభినందించారు.

# అత్యంత వైభవంగా ముగిసిన పాశుపతయాగం







ఖమ్మం టౌన్/తరంగాలు/ తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం ఈరోజు అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతితో ముగిసింది ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమం విజయ వంతం చేశారు సుమారు 2000 మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిపథం లో కొనసాగాలని రాష్ట్రం లో ప్రథమ స్థానం లో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దల ను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి గారు మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమం లో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద శర్మ యశ్వంత్ శర్మ నందుల ఉదయ్ శర్మ మట్టపల్లి మల్లికార్జున శర్మ ఇంగువ రామకృష్ణ శర్మ కురిమేటి రామ కృష్ణ శాస్త్రి నరేంద్ర చారి నాగేంద్ర చారీ ఇంగువ పూర్ణానంద శర్మ ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ చిలక మర్రి స్వామి నాథన్ చిలుకూరి నాగమూర్తి , ఉమేష్ బాజీపేయి ,బుర్ర సుందర్ కుమార చార్యులు తెరల భాను ప్రసాద్ శర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు

## విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి..



మహబూబాబాద్, ప్రతినిధి, జూలై .16, (తరంగాలు)బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి ,గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో రాష్ట్ర విజిలెన్స్ దాడుల వెనుక కొందరు రైస్ మిల్లర్ల హస్తం



కల్వకుర్తి.జూలై 16. తరంగాలు ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి రాష్ట్రంలోనే చేయి తిరిగిన, పేరుగాంచిన రేషన్ రీసైకిలింగ్ బియ్యం మాఫియా కు ప్రస్తుతం చెక్ పడినట్లు కల్వకుర్తి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. గత నెల పట్టణం లోని కాటన్ మిల్ దగ్గరలో ఓ రైస్ మిల్ పై రాష్ట్ర విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించగా పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. పట్టుబడిన బియ్యానికి సంబంధించిన కథనాలు చూసిన కల్వకుర్తి పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యంతో కంగుతిన్నారు. ఇంత పెద్ద మొత్తంలో బియ్యం దొరకడం ఇదే మొదటిసారా అంటూచర్చల మొదలయ్యాయి.పట్టుబడ్డ బియ్యాన్ని, తదుపరివిచారణను జిల్లా అధికారులకు ఒప్పజెప్పడంతో ఎప్పటిలాగే 6ఏ కింద కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. కాగాఅయినా పట్టు వీడని విక్రమార్కుడిలా ఆ మిల్లు యజమాని మునిపటిలాగే ఎదేచ్ఛగా వ్యాపారం సాగించారు.అనంతరం మరో మిల్లులో విజిలెన్స్ అధికారులకు బియ్యం పట్టుపడ్డాయి.కాగా అవి రేషన్ బియ్యం కాదంటూ మొదట్లో జిల్లా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రాష్ట్ర అధికారులు తిరిగి ఆ బియ్యాన్ని కేంద్ర పరిశీలన విభాగానికి అందించడంతో అవి పేదల బియ్యమేనని తేలినట్లు సమాచారం.ఆగ్రహించిన రాష్ట్ర అధికారులుజిల్లా అధికారులపై మండిపడ్డట్టు జిల్లా గోదాము అధికారులను విధుల నుండి తప్పించినట్లు కల్వకుర్తి పట్టణంలోచర్చించుకుంటున్నారు.కాగా విజిలెన్స్ ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా పట్టణానికి వస్తూ పోతున్నారని సమాచారం అందుకున్న బియ్యం మాఫియా " ష్ గప్ చుప్" గా అధికారులు వస్తున్నారు పారిపో. లేకపోతే దొరికిపోతావు అన్నట్లుగా మిల్లులకు తాళాలు వేసి గప్ చుప్ అయ్యారు.ఈ అధికారుల దాడుల వెనుక తోటి మిల్లర్లే ఫిర్యాదు చేయడం కొసమెరుపు.

## మృతుడికుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



జఫర్గడ్ ప్రతినిధి, జులై 16,(తరంగాలు): మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో కాంగ్రెస్ మండల నాయకులు మర్రి రమేష్ తల్లి మర్రి ఆంధ్రజ్యోతి మరణించినందున మర్రి ఆంధ్రజ్యోతి పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వారితో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబానికి అండగా ఉంటాం

**– సింగపురం ఇమ్మానియేల్ రాజ్**



జఫర్గడ్ ప్రతినిధి, జులై 16,(తరంగాలు):మండలం లోని తమ్మడపల్లి(జి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి రమేష్ తల్లి మర్రి ఆంధ్రజ్యోతి మరణించిన విషయం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి స్వగ్రానికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , జాఫర్ఘడ్ మండల మాజీ జెడ్పీటీసీ సదయ్యగౌడ్ , మండల ఎంపీటీసీ ల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ ,తిరుమలనాథ స్వామి దేవస్థానం మాజీ వైస్ చైర్మెన్ రెడ్ల సమ్మయ్య ,కాంగ్రెస్ నాయకులు తాటికొండ సంపత్ కుమార్ , జోగు రామచందర్ , యూత్ నాయకులు ప్రతిష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదినం వేడుకలు...




మహబూబాబాద్, ప్రతినిధి, జూలై. 16,( తరం గాలు) మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, జన్మదిన సందర్భంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






వరంగల్ ప్రతినిధి, జులై 16,తరంగాలు :పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్‌కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారానికి ఆర్థిక సహాయం

**నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా**



వర్ధన్నపేట ప్రతినిధి, జులై 16,తరంగాలు : నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటి పెద్ద మృతి చెందితే అన్ని తానై వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా అతని దహన సంస్కారాలు పూర్తి చేయించి మానవత్వం ఇంకా మిగిలి ఉందని నిరూపించుకున్నారు.వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ముదుర్కోళ్ల సుబ్బారావు(పూసల) అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారు.సుబ్బారావు కి ఇద్దరు కూతుర్లు ఒక్క కుమారుడు ఉన్నారు.ఇటీవల కుమారునికి పక్షవాతం రాగ కుటుంభం కష్టాల్లోకి నెత్తివేయబడింది.మృతుని కుటుంభం ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా పూర్తి దహణసంస్కారాలు తానే చేస్తానని ముందుకు వచ్చారు. సుబ్బారావు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు తాల్లపెల్లి యాదగిరి,మైనాల శ్యామరావు, శ్రీరామోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ
- ఇచ్చిపుచుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

న్యూఢిల్లీ,జూలై16( తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది.

# రాష్ట్రంలో దేశానికే ఆదర్శంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

- నెల రోజులలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు ప్రారంభం కానున్నాయి
- నాకు ఎలాంటి స్వంత ఎజెండా లేదు
- నాకు వ్యాపారాలు లేవు, వ్యాపకాలు లేవు
- నీతి, నిజాయిగా పని చేయడమే నా ఏకైక లక్ష్యం

జఫర్గడ్ ప్రతినిధి, జులై 16,(తరంగాలు): మండలంలోని కునూరు గ్రామం వద్ద కునూరు నుండి వెంకటాపూర్ వరకు 2కోట్ల 50లక్షల రూపాయలతో నిర్మించిన 4కిలోమీటర్ల బిటీ రోడ్డును ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం. తిడుగు గ్రామంలో 35లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మంచిన సిసి రోడ్డు, ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అలాగే కునూరు, తిడుగు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు కునూరు ప్రజలు అడిగిన ప్రతి పనిని చేశానని అన్నారు. వెంకటాపూర్ క్రాస్ నుండి వయా రఘునాతపల్లి, కునూరు, కొనాయిచలం మీదుగా జఫర్ గడ్ క్రాస్ 14.5కిలోమీటర్ల రోడ్డు పనులకు 9కోట్ల 50లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వచ్చే ఉగాది నాటికీ రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. 20ఏళ్ల క్రితం ఈ రోడ్డు నేనే వేసానని ఇప్పుడు మళ్ళీ నేనే వస్తున్నాని గుర్తు చేశారు. అలాగే రైతు వేదిక నుండి గర్నేపల్లి వరకు రోడ్డు కావాలని రైతులు అడిగారని త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. ఆకేరు వాగు నుండి కునూరు చెరువుకు కాలువ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని ఏది ఏమైనా వచ్చే యాసంగి నాటికీ కాలువ పూర్తి చేసి నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. కునూరు గ్రామానికి ఇప్పటికే 30లక్షల సిసి రోడ్లు, 10కమ్యూనిటీ హాల్, 20లక్షలు ఆరోగ్య ఉప కేంద్రం మొత్తం 70లక్షలు మంజూరు ఇచ్చానని, గ్రామంలో ఇంకా కావాల్సిన సిసి రోడ్లకు త్వరలోనే మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో 35ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వచ్చే జులై నాటికీ గ్రామంలో అన్ని అభివృద్ధి పనులనుపూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తిడుగు గ్రామంలో ఎస్సి కాలనిలో 15లక్షల సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20లక్షల సిసి రోడ్లు మంజూరు ఇస్తానని తెలిపారు. తిడుగు గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక 20ఏళ్లుగా బస్సు సర్వీస్ నిలిచిపోయిందని కానీ గర్నేపల్లి నుండి తిడుగు రోడ్డు మరమ్మత్తు చేయడం వల్ల బస్సు సర్వీస్ మళ్ళీ ప్రారంభం అయిందని అన్నారు. గర్నేపల్లి నుండి తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు అలాగే తిడుగు నుండి కొనాయిచలం వరకు రోడ్డు మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించానని త్వరలోనేమంజూరు వస్తుందని అన్నారు. నష్కల్ నుండి వచ్చే ఫిడర్ ఛానల్ బాగు చేయాల్సి ఉందని, త్వరలోనే పనులు పూర్తి చేయించి గ్రామంలోని రెండు పెద్ద చెరువులను దేవాదుల నీటితో నింపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని



తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. నాకు స్వంత ఎజెండా లేదు, ఎలాంటి వ్యాపారాలు లేవు, వ్యాపకాలు లేవు, తాగేది లేద, తినేది లేదని నా ఆలోచన అంతా నీతి, నిజాయితీగా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ మార్కెట్ చైర్మన్ లావణ్య రెడ్డి పాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్ ఎంపీపీ మాజీ సుదర్శన్, ఇన్చార్జి ,ఎమ్మార్వో శంకరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు బిక్షపతి,గుజ్జరి రాజు, అయోధ్య, రాజేష్ నాయక్,సుధాకర్ బాబు,కృష్ణ మూర్తి, సోమయ్య,హరిప్రసాద్,నల్లతీగల భాష, సత్యనారాయణ రెడ్డి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,మాజీ సర్పంచ్,లు మాజీ ఎంపీటీసీలు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కర్కాటక సంక్రమణం

**దక్షిణాయనం ప్రారంభం (ఆధ్యాత్మిక చింతన )**

తిరుమల,జూలై16: ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్ధం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్ధం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.

# రోడ్డుపక్కన పసికందు వదిలివేత

**అక్కున చేర్చుకున్న గ్రామస్థులు**

జనగామ,జూలై16: జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు-చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్ర ులల కోసం చుట్టు-పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబం ధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టు-పక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన రఘునాథపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

అమరావతి,జూలై16:
అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే పక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ- రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ పక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయిం చిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ పక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ పక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు-గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ-ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

# తిరుమలలో ఘనంగా ఆణివార ఆస్థానం

**సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి వేంచేపు**




తిరుమల,జూలై16:
తిరుమలలో ఆణివార ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మలయప్పస్వామి వారు ఉభయదేవేరులతో సర్వభూపాల వాహనంపై వేంచేశారు. మరో పల్లకిలో సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేశారు. ఉత్సవ మూర్తులతో పాటు- మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. జీయర్లు ఊరేగింపుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పుష్పపల్లకి వాహనంపై మలయప్పస్వామి ఊరేగనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుంచి తితిదే వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. తితిదే ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు.
ఇకపోతే తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది.
స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు.

సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలు కొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు-, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంచేశారు

# ఖేలో ఇండియా నిధులివ్వండి

**కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి**

న్యూఢిల్లీ,జూలై16: ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు కలిశారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకాశాలున్నాయని, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

**ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు**

**ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు**




కడప,జూలై16: చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు- చెరువులకు నీళ్లు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్లు వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్లు చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టు-కుంటు-న్నారన్నారు. ఇప్పటి-కై-నా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు. ఇరిగేషన్ కార్యాలయనికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ- పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

హైదరాబాద్,జూలై16: ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు.
- దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఈగ మల్లేశం పరామర్శ



వర్ధన్నపేట, జులై 16,తరంగాలు: మృతురాలి కుటుంబ సభ్యులను కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. ఐనవోలు మండలం సింగారం గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా డిసిసిబి బ్యాంక్ మాజీ చైర్మన్ కీ.శే. దోపతి దామోదర్ రెడ్డి తల్లి సూరమ్మ అనారోగ్యం తో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.
ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ సర్పంచ్ అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి, డి సి సి బి బ్యాంక్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ సిలువేరు కుమార స్వామి, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరపల్లి నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ కరిమిళ్ల సంపత్ రావు, డాక రెడ్డి, తిలక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# 133 దేశాలకు అరబిందో హెచ్‌ఐవీ ఔషధం




హైదరాబాద్: ప్రపంచంలోని 133 దేశాల్లో హెచ్‌ఐవీ చికిత్సలో ఉపయోగించే ఇంజెక్షన్ కాబోటెగ్రవిర్‌ను అరబిందో ఫార్మా తయారుచేసి, సరఫరా చేయనుంది. మెడిసిన్స్ పేటెంట్ పూల్ (ఎంపీపీ), వీఐవీ హెల్త్‌కేర్ మధ్య విస్తరించిన వాలంటరీ లైసెన్సింగ్ ఒప్పందం కింద కాబోటెగ్రవిర్ తయారు చేసేందుకు ఎంపి క చేసిన జెనరిక్ ఔషధ తయారీదారుల్లో అరబిందో ఒకటి. హెచ్‌ఐవీ రోగులు రోజువారీ మాత్రలు మింగడాన్ని ఈ చికిత్స నివారిస్తుంది

. అందుకు బదులుగా వారు 1 లేదా 2 నెలలకి ఒక ఇంజెక్షన్ తీసుకుంటే సరిపోతుంది. ఎంపిక చేసిన మార్కెట్లలో ఈ ఔషధం అభివృద్ధి, తయారీ, పంపిణీకి సబ్ లైసెన్స్ లభించడం ఆనందదాయకమని కంపెనీ వైస్ చైర్మన్, ఎండీ నిత్యానందరెడ్డి అన్నారు.

# 4 రోజులు యూపీఐ సేవలు బంద్..

యూపీఐ, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు వినియోగించే వారికి కీలక సూచన వచ్చింది. ఎందుకంటే బ్యాంకింగ్ నిర్వహణ పనుల కారణంగా ప్రముఖ బ్యాంకులు తమ డిజిటల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.యూపీఐ వినియోగదారులకు కీలక అలర్ట్ వచ్చేసింది. ఎందుకంటే నిర్వహణ కారణంగా నెట్ బ్యాంకింగ్, సేవలు కొన్ని రోజులపాటు అందుబాటులో ఉండవని బ్యాంకులు ప్రకటించాయి. వీటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటక్ మహీంద్రా బ్యాంక్ ఉన్నాయి. మీరు ఈ బ్యాంకుల కస్టమర్ అయితే ఈ వార్త గురించి తప్పక తెలుసుకోవాల్సిందే.ఈ రెండు బ్యాంకులు తమ డిజిటల్ సేవల్లో కొంత తాత్కాలిక అంతరాయాన్ని ప్రకటించాయి. దీనికి కారణం వారి సిస్టమ్స్‌లో జరిగే నిర్వహణ పనులు. ఈ కారణంగా , నెట్ బ్యాంకింగ్, ుసవలు కొన్ని గంటల పాటు అందుబాటులో ఉండవు. కాబట్టి ఈ అంతరాయాన్ని బట్టి మీ బ్యాంకింగ్ అవసరాలను ముందుగానే ప్లాన్ చేసుకోవడం మంచిది.తన కస్టమర్లకు జూలై




16న కొన్ని డిజిటల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్వహణ పనులు జూలై 16న మధ్యాహ్నం 1:05 నుంచి 2:10 వరకు జరిగాయి. ఈ సమయంలో UPI, YONO, ATM, RTGS, IMPS, RINB, NEFT వంటి సేవలు అందుబాటులో లేవు. అయితే, సేవలు మాత్రం కొనసాగాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో ఈ విషయాన్ని ముందుగానే తెలిపింది.

**కోటక్ మహీంద్రా బ్యాంక్**

కోటక్ మహీంద్రా బ్యాంక్ కూడా తమ సిస్టమ్స్ నిర్వహణ కోసం కొన్ని రోజులపాటు డిజిటల్ సేవలను నిలిపివేయనుంది

జూలై 17 %డ% 18 : జూలై 17న రాత్రి 12:00 గంటల నుంచి తెల్లవారుజామున 2:00 గంటల వరకు నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా సేవలు అందుబాటులో ఉండవుజూలై 20 %డ% 21: జూలై 20న రాత్రి 12:00 గంటల నుంచి తెల్లవారుజామున 2:00 గంటల వరకు నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, సేవలు నిలిచిపోతాయి.

# కియా కారెన్స్ క్లావిస్ ఈవీ




న్యూఢిల్లీ: కియా ఇండియా.. మార్కెట్లోకి కారెన్స్ క్లావిస్ ఎలక్ట్రిక్ కారు (ఈవీ)ను విడుదల చేసింది. కంపెనీ భారత్‌లో ఉత్పత్తి చేసిన తొలి ఎలక్ట్రిక్ కారు ఇదే. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్లాంట్‌లో ఈ ఎలక్ట్రిక్ కారును కంపెనీ తయారు చేసింది. ఈ కారు ధర రూ.17.99 లక్షల నుంచి రూ.24.49 లక్షల (ఎక్స్‌షోరూమ్) మధ్యన ఉంది. 42 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన కారు ఒకసారి చార్జింగ్‌తో రూ.404 కిలోమీటర్ల దూరం ప్రయాణించనుంది. అలాగే 51.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన కారు 490 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందని కియా తెలిపింది. 100 కిలోవాట్ డీసీ చార్జర్‌తో కేవలం 39 నిమిషాల్లోనే 10 నుంచి 80 శాతం బ్యాటరీ చార్జింగ్ అవుతుందని పేర్కొంది. ఏడు సీట్ల క్లావిస్ ఈవీలో ఏడీఏఎస్ లెవల్ 2 వ్యవస్థతో పాటు 20కి పైగా అటానమస్ ఫీచర్లను పొందుపరిచినట్లు కియా తెలిపింది. కాగా కియా ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లయిన ఈవీ6, ఈవీ9 మోడళ్లను దిగుమతి చేసుకుని భారత మార్కెట్లో విక్రయిస్తోంది.

# ఒకరోజు ఓ గంట నిద్ర తగ్గితే దాని భర్తీకి ఎన్ని రోజులు పడుతుందో తెలుసా..!



మానసిక ఒత్తిడి కారణంగానో, పని భారం వల్లనో, విందులు వినోదాల వల్లనో కొన్ని సందర్భాల్లో మనం కంటినిండా నిద్రపోలేకపోతాం. ప్రతి మనిషి జీవితంలో ఇది సర్వసాధారణం. అయితే కేవలం ఒక గంట నిద్ర తక్కువైనా దాని ప్రభావం మన శరీరంపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆ ఒక్క గంట నిద్రలోటును భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల వరకు సమయం పట్టవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.నిద్ర అనేది కేవలం అలసటను తీర్చుకోవడానికి ఉపయోగపడే సాధనం మాత్రమే కాదని నిపుణులు అంటున్నారు. అది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి లాంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరమని చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడు మెదడులో రోజువారీ పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోయి కొత్త సమాచారం నిక్షిప్తం అవుతుంటుందని, కేవలం ఒక గంట నిద్ర తగ్గినా ఈ ప్రక్రియలన్నీ సరిగా జరగక చిన్నపాటి 'స్లీప్ డెబ్ట్ అంటే నిద్ర బాకీ ' ఏర్పడుతుందని వివరిస్తున్నారు.ఆ నిద్ర బాకీని తీర్చడానికి మన శరీరం కేవలం ఒక రాత్రి అదనంగా నిద్రపోవడంతో సరిపోదని, మెదడు, శరీర కణాలు సాధారణ స్థితికి రావడానికి, కోల్పోయిన విశ్రాంతిని తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అందుకే ఒక రాత్రి గంట నిద్ర తక్కువైతే మరుసటి రోజు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు లాంటి లక్షణాలను అనుభవించాల్సి వస్తుందని అంటున్నారు.


### నిద్ర బాకీని తీర్చుకునేదెలా..?

ఏదైనా కారణం వల్ల నిద్ర బాకీ ఏర్పడితే తర్వాత రోజుల్లో గాఢమైన నిద్రద్వారా దాన్ని తీర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గాఢ నిద్ర కోసం ప్రతిరోజు ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి నిద్రలేవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. వారాంతాల్లో కూడా టైమ్ షెడ్యూల్‌ను తూచాతప్పకుండా పాటిస్తే నిద్రబాకీ పేరుకుపోకుండా ఉంటుందని అంటున్నారు. అదేవిధంగా మంచి నిద్ర కోసం పడకగది చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇస్తున్నారు. నిద్రకు ఉపక్రమించే ముందు ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలంటున్నారు. రోజూ మధ్యాహ్నం ఓ 20 నిమిషాలపాటు పవర్ నాప్ తీసుకోవడంవల్ల కూడా అలసట తగ్గి, రోజంతా చురుకుగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే పగలు ఎక్కువసేపు నిద్రపోవడం, సాయంత్రం వేళల్లో కునుకు తీయడం మంచిది కాదని అంటున్నారు.

# కలబందను ఇలా ఉపయోగిస్తే చాలు..

## మీ అందం మరింత రెట్టింపు అవుతుంది..!

చాలా మంది ఇళ్లలో కలబందను పెంచుకుంటారు. ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తారు. అలాగే సౌందర్య సాధన ఉత్పత్తుల్లోనూ కలబందను వాడుతారు. కలబందలో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని ఉపయోగించి చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. ఇది చర్మ కణాలను అభివృద్ధి చేస్తుంది. ఉన్న కణాలకు మరమ్మత్తులు చేస్తుంది. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. కలబందలో సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. కనుక చర్మానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ, బి12 ఉంటాయి. అనేక మినరల్స్, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కలబందలో అధికంగా ఉంటాయి. ఇవన్నీ చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి.




### నేరుగా రాయవచ్చు..

కలబంద గుజ్జులో సహజసిద్ధమైన హైడ్రేటింగ్ గుణాలు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల అన్ని రకాల చర్మాలకు కలబంద ఎంతగానో పనిచేస్తుంది. ముఖ్యంగా సున్నితమైన లేదా ఇర్రిటేషన్ ఉన్న, ఎండ వల్ల కందిపోయిన చర్మాన్ని తిరిగి పూర్వ రూపం వచ్చేలా చేస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జును ఆకుల్లోంచి సేకరించాలి. దీన్ని మీ ముఖంపై నేరుగా అప్లై చేయాలి. మెడపై కూడా రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు వేచి ఉండాలి. లేదా రాత్రి పూట రాసి ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. మెడపై ఉండే నల్లదనం తగ్గుతుంది.




### నిమ్మరసంతో వాడితే..

కలబందలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు, నీరు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి చల్లదనాన్ని ఇస్తాయి. అందువల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మానికి హాయి లభిస్తుంది. చర్మం త్వరగా మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో ఎరుపుదనం తగ్గిపోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మంపై నేరుగా కలబంద గుజ్జును రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజులో 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. మొటిమలను తగ్గించడంలోనూ కలబంద బాగానే పనిచేస్తుంది. ఇందుకు గాను 1 టేబుల్ స్పూన్ కలబంద రసంలో 2 నుంచి 3 చుక్కల నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని మొటిమలు లేదా మచ్చలపై రాయాలి. 15 నుంచి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమలు తగ్గిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.

జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
గురువారం17-7 -2025

## ఆగస్ట్‌లో రాజాసాబ్

# ఫస్ట్ సింగిల్





ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. ’బాహుబలి’ తర్వాత ఆయన సెలబ్రిటీ- స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ ‘ది రాజా సాబ్‘ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ‘ది రాజా సాబ్‘ నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ-వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.

# వార్2పై పెరుగుతున్న అంచనాలు

## డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ

ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ ’వార్ 2’. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక







నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు ’విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు’, ’డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్’ అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.


కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ




## తల్లిదండ్రులైన కియారా,

# సిద్దార్థ దంపతులు

బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవిం చినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకోచ్చింది. షేర్షా’ సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు- కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.




# ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా

## బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య

రాజమౌళి సృష్టించిన కలాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టో బర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తు న్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపి స్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటు ందనే ప్రచా రం మొదలై ంది. కొం దరేమో 5 గంటలు ఉంటుం దని.. ఇంకొందరేమో 4 గంటల కు పైగా ఉంటుం దని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరి ంచిన ’కొత్తపల్లిలో ఒకరోజు’ మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటు న్నాడు.ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు. ’రన్ టైమ్ ఎం త ఉన్నా నాకు హ్యాపీనే. ఎందుకంటే నేను ఈ ఏడాది ఎలాంటి సినిమాలు చేయకపోయినా నాకు బ్లాక్ బస్టర్ రాబోతోంది. రన్ -టైమ్ విషయంలో ఎలాంటి టె-న్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకునే రాజమౌళి డిజైన్ చేస్తారు అంటూ తెలిపాడు. అక్టోబర్ 31న ది బాహుబలి-ఎపిక్ పేరుతో సినిమాను రిలీజ్ చేయబో తున్నారు. బాహుబలి రెండు పార్టుల్లోని కథకు ఎక్కడా భంగం కలగకుండా ఒకే సినిమాగా తీసుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# రవితేజకు పితృవియోగం

## రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం



టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు.ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని మెగాస్టార్ చిరంజీవి ఓ పోస్ట్ సైతం పెట్టారు.